19వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 11 మార్చి 2025 పేజీలు : 8

# పసుపు, మొక్కజొన్నలకు మద్దతు ధర కల్పించాలి

- మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కందులు, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి
- సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 10 :** పసుపు, మొక్కజొన్నలకు మద్దతు ధర కల్పించాలని, మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కందులు, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం పసుపు రైతులను ప్రోత్సహించే విధంగా నిజామాబాద్ కేంద్రంగా పసుపుబోర్డు ఏర్పాటు చేశారని, గత ఏడాది క్వింటాల్ పసుపుకు రూ.15వేల వరకు ధర పలికిందని, ఈ ఏడాది మాత్రం రూ.8వేలకు మించడం లేదని, దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, రైతులకు అండగా నిలిచే విధంగా క్వింటాల్ పసుపుకు రూ.12 వేల మద్దతు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, జగిత్యాల జిల్లాలో, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పలు

2లో

## ప్రజావాణి ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి


- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,మార్చి 10 :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కారించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 50 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ బి.ఎస్ లత, ఆర్డీవోలు మధుసూదన్, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్ వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్యుకేషన్ హబ్‌గా జగిత్యాల

- యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు పట్ల హర్షం
- సీఎం, డిప్యూటీ సీఎంలకు కృతజ్ఞతలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 10 :** జగిత్యాల నియోజక వర్గానికి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేయటం పట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లకు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సోమవారం ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రం ఎడ్యుకేషన్ హబ్ గా మారిందని, విద్య అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తున్నానన్నారు. గత ప్రభుత్వంలో పూర్తయిన నర్సింగ్ కళాశాలను ప్రారంభించడానికి కృషి చేశానని, 2018 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మాజీ ముఖ్యమంత్రిని కోరి మెడికల్ కాలేజి సైతం సాధించుకున్నామన్నారు. మెడికల్ కాలేజి నిధుల మంజూరుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహా ను కలిసి నిధుల మంజూరుకు కృషి చేయాలని కోరగా వారు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు. రాయికల్ మండలంలో కస్తూర్బా పాఠశాలకు 4 కోట్లతో నూతన భవనం మంజూరు అయిందన్నారు.బీర్ పూర్ మండలానికి కస్తూర్బా పాఠశాల మంజూరు కాగా తుంగురు గ్రామంలో అద్దె భవనంలో ప్రారంభించబోతున్నామన్నారు.జగిత్యాల నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్ లు మంజూరు చేయటం జరిగిందని, రూ.5 కోట్ల తో అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ స్కిల్ యూనివర్సిటీ అనుబంధంగా టిఆర్.నగర్ లో ఏర్పాటు చేస్తున్నామని పనులు జరుగుతున్నాయన్నారు.రేవంత్ రెడ్డి సర్కార్ లో ప్రభుత్వం ఏర్పడగానే అమ్మ ఆదర్శ పాఠశాలలు మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. న్యూ హై స్కూల్ లో రూ.10 లక్షలతో మౌలిక సదుపాయాలకు జిల్లా కలెక్టర్ నిధులు మంజూరు చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం లో రెసిడెన్షియల్ పాఠశాలలు బీసీ, ఎస్సీ, మైనార్టీ అద్దె భవనంలో ఉండగా చాలా ఇబ్బందిగా ఉందని గ్రహించిన ముఖ్యమంత్రి అన్ని జిల్లాలో నూతన భవనాలు మంజూరు చేశారని, 200 కోట్లతో జగిత్యాల చల్ గల్ వాలంతరీ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, బడ్జెట్ సైతం విడుదల చేయటం జరిగిందన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో విద్య అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ తన వంతుగా కృషి చేస్తానని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల సహకారంతో అభివృద్ధి చేస్తానన్నారు.

## బాధితుల సమస్యలకు
# తక్షణ పరిష్కారానికి చర్యలు

- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 10 :**

బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారుని కి భరోసా,నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# 'ప్రజావాణి' దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

- కలెక్టర్ పమేలా సత్పతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 10 :** ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ (రెవెన్యూ), జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్,డీఆర్ఓ బి.వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మహేశ్వర్‌తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజా వాణికి మొత్తం 226 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు 34 దరఖాస్తులు, కరీంనగర్ ఆర్డిఓ కార్యాలయానికి 16, కరీంనగర్ రూరల్ తహసీల్దార్ కార్యాలయానికి 14 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రభుత్వ కార్యాలయాల ఆస్తి పన్ను బకాయిలు చెల్లించాలి**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన ఆస్తిపన్ను బకాయిలను తప్పనిసరిగా చెల్లించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు.ప్రజావాణి అనంతరం కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. నిర్దేశిత లక్ష్యం చేరుకోకుంటే ఆర్థిక సంఘం నుంచి వచ్చే నిధుల విషయంలో ఇబ్బంది అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిధుల నుంచి నెలాఖరులోగా చెల్లించాలని ఆదేశించారు.

**ఈజీఎస్ పనులు, ఎస్డీఎఫ్ పనులు పూర్తి చేయాలి..**

జిల్లాలో పెండింగ్‌లో

2లో

## కక్ష సాధింపు చర్యలు సరికాదు

**-బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**



**చురకలు విలేకరి, మల్లాపూర్, మార్చి 10 :** అధికారాన్ని అడ్డుపెట్టుకొని కక్ష సాధింపు చర్యలు చేపట్టడం సరికాదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పేర్కొన్నారు. సోమవారం మల్లాపూర్ మండల కేంద్రంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ మండలంలోని రత్నాపూర్ గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త దేవా మల్లయ్య షెడ్డును పరిశీలించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం ఉందని అప్రజాస్వామ్యంగా కక్షసాధింపు చర్యల్లో భాగంగా గొర్ల షెడ్డును తొలగించడాన్ని తప్పు పట్టారు. తము న్యాయపోరాటానికి సిద్ధమని చట్టాలు కోర్టులపై మాకు నమ్మకం ఉందన్నారు. బీఆర్ఎస్ కేసీఆర్ పాలనలో ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడలేదని, విధి విధానాలు లేని ప్రభుత్వం, ఇచ్చిన హామీలను అమలుపర్చి రాష్ట్ర అభివృద్ధిపై దృష్టిసారించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నృసింహునికి వెండి ఆభరణాలు బహుకరణ



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 10 :** ధర్మపురి క్షేత్రంలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి అనుబంధ ఆలయమైన శ్రీ ఉగ్ర లక్ష్మీనరసింహా స్వామి వారికి సోమవారం ధర్మపురి నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, మాజీ దేవస్థాన చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి దంపతులు, మాజి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్ దంపతులు, హైదరాబాద్ కు చెందిన వెన్నం రాజేశ్వర్ రెడ్డి దంపతులు కలిసి మూడు లక్షల విలువైన మూడు కిలోల వెండితో చేయించిన శంఖు చక్రం ముంజేతులు ఆభరణాలు ఆలయ అర్చకులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, అర్చకులు నంబి శ్రీనివాస్, నెరెళ్ళ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పోలీస్ కమిషనర్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చ్ 10 :** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన గౌస్ ఆలం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్లోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి పూల మొక్కను అందజేశారు. అనంతరం జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై ఇరువురు అధికారులు చర్చించారు.

## పసుపు, మొక్కజొన్నలకు మద్దతు ధర కల్పించాలి

**మొదటి పేజీ తరువాయి...**ప్రాంతాల్లో మొక్కజొన్న, కందుల పంటలను రైతులు సాగు చేస్తున్నారని, కందులు, మొక్కజొన్న పంటల కొనుగోలు కేంద్రాలను మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని, క్వింటాల్ కందులకు రూ.7,550 మద్దతు ధర, క్వింటాల్ మొక్కజొన్నకు రూ.2225 మద్దతు కల్పించేలా చర్యలు తీసుకోవాలని లేఖ పేర్కొన్నారు.

# 'ప్రజావాణి' దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

**మొదటి పేజీ తరువాయి...**

ఉన్న ఈజీఎస్ పనులు,ఎస్డీఎఫ్ పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశిం చారు. పాఠశాలల్లో కిచెన్ షెడ్లు ప్రహరీ పనులు పూర్తి చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో తనిఖీ చేస్తూ పనులు సక్రమంగా జరిగేలా చూడాలని పేర్కొన్నారు. ఎస్డీఎఫ్ పనుల గ్రౌండింగ్ పూర్తి చేయాలన్నారు. ఆర్అండ్ బీ,పంచాయతీరాజ్, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో పూర్తయిన పనులకు సంబంధించి బిల్లులు చెల్లించేందుకు టోకెన్ నెంబర్ జనరేట్ చేయాలన్నారు. గ్రౌండింగ్ అయిన వాటికి ప్రోగ్రెస్ రిపోర్ట్, ప్రోగ్రెస్ అయిన వాటికి ఎంబీ రికార్డులు అవుతుండాలన్నారు. మండలాల్లో ఎంపీడీవోలు, మునిసిపాలిటీల్లో కమిషనర్లు క్షేత్రస్థాయిలో తనిఖీ చేస్తూ.. పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పనులను యుద్ధ ప్రతిపదికన పూర్తి చేసుకోవాలన్నారు.

**వ్యవసాయతేర భూములను గుర్తించాలి..**

నిర్దేశించిన గడువులోగా జిల్లాలో వ్యవసాయతేర భూములను గుర్తించాలని తహసీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియను పర్యవేక్షణ చేయాలని ఆర్డీవోలకు సూచించారు.

**ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి..**

ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడారు. గ్రౌండింగ్ పనులు, సూపర్ చెక్, గ్రామాల్లో మార్కౌట్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. గ్రీవెన్స్, లాగిన్ లో ఉన్నవి క్లియర్ చేయాలని సూచించారు.

ఇళ్ల వివరాలను నివేదిక రూపంలో అందించాలని సూచించారు.

## పంటలు కాపాడేందుకు

# అధికారులు సమన్వయంతో పని చేయాలి

**-యాసంగి సాగు నీటి సరఫరా పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చ్ 10 :** పంటలు కాపాడేందుకు అధికారులు సమన్వయం తో పని చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం లిహైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి యాసంగి సాగు నీటి సరఫరా పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం కరీంనగర్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రం లోని పలు ప్రాంతాల్లో పంటలు ఎండి పోతున్నట్లు సమాచారం అందుతుందని, ప్రస్తుతం ఉన్న పరిస్థితులను ఎక్కువగా చేసి చూపుతూ ప్రభుత్వానికి వ్యతిరేక వాతావరణం సృష్టించే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్లు, వ్యవసాయ అధికారుల నుంచి జిల్లా కలెక్టర్లు రిపోర్ట్ తీసుకుని విద్యుత్ శాఖ అధికారులతో కూడా సమన్వయం చేసుకుంటూ పంట నష్టం, ఎండిపోవడం తగ్గించాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో కొంత నీటి కొరత ఉన్న నేపథ్యంలో నీటి సరఫరా సమర్థవంతంగా చేసేందుకు నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 55 లక్షల ఎకరాలలో వరి పంట సాగు అవుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్లు వ్యవసాయ శాఖ , ఇరిగేషన్, విద్యుత్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పంట నష్టాన్ని తగ్గించాలని మంత్రి ఆదేశించారు. సాగు నీరు సరఫరా కాల్వల ద్వారా చేరని ప్రాంతాల్లో నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయడం వల్ల పంట నష్టం కాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రాజకీయ దురుద్దేశాలతో ప్రస్తుత ఉన్న పరిస్థితిని ఎక్కువ చేసి చూపించిన, రబీ యాక్షన్ ప్లాన్ లో లేని ప్రాంతాలలో పంటలు ఎండి పోతున్నట్లు వార్తలు వచ్చిన వాటిపై కలెక్టర్ లు వెంటనే స్పందించి ఐ%డ% పిఆర్ ద్వారా ప్రజలకు వాస్తవాలు తెలిసేలా క్లారిటీ ఇవ్వాలని మంత్రి కోరారు. లిమంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, 18 లక్షల ఎకరాలు వివిధ ప్రాజెక్టు కాల్వల క్రింద , 37 లక్షల బోర్ల క్రింద వరి పంట సాగు అవుతుందని అన్నారు. దేవాదుల ప్రాజెక్టు వద్ద జనగాం, సూర్యాపేట, యాదాద్రి జిల్లాలో కొంత మేర ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. రాబోయే 10 నుంచి 15 రోజులలో నీటి పారుదల శాఖ అధికారులతో అవసరమైన నీటి విడుదల కట్టుదిట్టంగా చేస్తూ పంటలను కాపాడే బాధ్యతను కలెక్టర్లు తీసుకోవాలని అన్నారు. సాగర్ కేనాల్ లో నిర్వహణ సరిగ్గా లేకపోవడం షటర్ల వద్ద కొన్ని మరమ్మత్తు వల్ల చివరి ఆయకట్టుకు నీరు చేరుకోవడం లేదని అన్నారు. ఆయకట్టు క్రింద కాలువలో విడుదల చేసే నీటిలో ముందు టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీరు వచ్చేలా చూడాలని అన్నారు. నాగార్జున సాగర్ క్రింద ఒక ఎకరం కూడా ఎండి పోవడానికి వీలు లేదని, 3 నియోజకవర్గాల మేర గోదావరి నీళ్లు 1500 క్యూసెక్కుల సీతా రామ ద్వారా తీసుకొని వచ్చామని తెలిపారు. కాల్వల పై మోటర్లు పెట్టి నీటి దుర్వినియోగం అవుతుందని అక్కడ రాత్రి సమయాల్లో విద్యుత్ బంద్ చేయాలని మంత్రి సూచించారు. పోలీసుల సహకారం తీసుకొని చివరి ఆయ కట్టుకు నీళ్లు చేరేలా చూడాలని ఎక్కడికక్కడ బాధ్యతలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న సమయం చాలా కీలకమైందని, విద్యుత్ సరఫరా , పై ప్రాంతాల్లో నీరు వృధా కాకుండా చూడడం , అవసరమైన చోట పోలీసు బందోబస్తు తీసుకోవడం వంటి చర్యలు చేపట్టాలని మంత్రి తెలిపారు. భూగర్భ జలాలు తగ్గిపోవడం, బోర్లు ఎండిపోవడం వల్ల ఎక్కడైనా సాగు నీటి ఇబ్బందులు ఉన్నాయో పరిశీలించాలని అన్నారు. పంట కోతలు వచ్చే వరకు వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఫీల్డ్ లెవల్ లో ఉంటూ స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు నీటిపారుదల శాఖ అధికారులకు కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని మంత్రి సూచించారు. సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎక్కడ విద్యుత్ సరఫరా సమస్యలు లేవని అన్నారు. 7 జిల్లాలో 44 వేల ఎకరాలలో కొంత ఇబ్బందులు ఉన్నట్లు సమాచారం అందుతుందని అన్నారు. జనగాం జిల్లాలో పంటలు కాపాడేందుకు మోటార్ల మరమ్మత్తులు పూర్తి చేసామని, సిద్దిపేట జిల్లాలో పంటల సంరక్షణకు రంగనాయక సాగర్ రిజర్వాయర్లు ఒకటిన్నర టీఎంసీల విడుదల చేశామని తెలిపారు. సిద్దిపేట, జనగామ, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి, వనపర్తి మొదలగు జిల్లాలో కొన్ని సమస్యలు ఉన్నాయని వీటిని పక్కగా పర్యవేక్షిస్తూ పొలాలు ఎండిపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తి స్థాయిలో వాడుతూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ నుండి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



# పసుపు ధరకు మద్దతు కోరుతు...చలో మెట్‌పల్లి

**-క్వింటాకు కనీస ధర రూ.15 వేలు చెల్లించాలని రైతు ఐక్య వేదిక డిమాండ్**
**- నియెజికవర్గం నుండి భారిగ తరలి రానున్న రైతులు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (10) :** ఆరుగాలం శ్రమించి పండిచిన పంటకు దిగుబడికి కనీస మద్దతు ధర రాకపోవడంతో పసుపు రైతులు కడుపు మండి నిరసనకు సిద్ధమయ్యారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లి పటణం లో మంగళవారం మహదర్నకు జిల్లా రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించ నున్నారు. పెట్టుబడులు కూడా రాక తీవ్రంగా నష్టపోతున్నామని,వ్యాపారులు, దళారులు ఒకటై రైతులని ముంచుతు న్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పసుపు బోర్డు ఏర్పాటు చేసినా, ప్రయోజనమేమీ కలగడం లేదని వాపోతున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పసుపు రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. పసుపు పంటకు రూ.15 వేలకు పైగా మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. పసుపు బోర్డుకు నిధులు కేటాయించాలని, ప్రభుత్వమే పసుపు పంటను కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించి రైతులకు న్యాయం కోసం ధర్నాను మార్కెట్ యాడ్డు నుండి పాత బస్టాండ్ వరకు మహధర్నను నిర్వహిస్తున్నట్లు రైతు ఐక్యవేదిక నాయకులు తెలిపారు. ధర్నాలో పార్టీలకతీతంగా రైతులు పాల్గొనాలని ప్రభుత్వాలకు తమ సమస్యలను తెలియజేసి, పసుపు పంటకు మద్దతు ధర లభించేలా ఉద్యమిద్దామని కోరారు.ఇప్పటికే జగిత్యాల జిల్లా లోని అన్ని మండలలోని గ్రామలలో ప్రచారం చేసి రైతులను సంఘతితం చేసి మహదర్నకు వచ్చెల పిలుపు నిచ్చారు.

### మహాధర్నాతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలగాలి



ప్రభుత్వాలు దిగివచ్చి మద్దతు ధర చెల్లించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మెట్ పల్లిలో జరిగే మహాధర్నాతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కను విప్పు కలగాలి. పసుపు బోర్డు కునిధులు కేటాయించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పసుపు రైతుల సమస్యలను పరిష్కరించాలి.

-నల్ల రమేష్ రెడ్డి (ఇబ్రహింపట్నం)
జగిత్యాల రైతు ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు

### మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలి



గత కోన్ని సవత్సరాలుగా పసుపు పంట ను సాగు చేస్తున్నం. ఇప్పటి ఎప్పుడు ధర పైన సరి అగు నిర్ణయం లేక ఎప్పుడు పసుపు పంట తో నష్టం చుస్తున్నాం పసుపు భోర్డు తో మంచి లాభాలు వస్తాయని ఆశ పడితే ప్రస్తుతం తీవ్ర నష్టం జరిగింది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధరలు నిర్ణయం తిసుకోని రైతులను ఆదుకోవాలి.

-ముత్యల పెద్ద మల్లేశ్ రైతు (బర్దిపుర్)

### గతసవత్సరంతో పోలిస్తె 5 వేలు తక్కువ



గతసవత్సరం తో పోలిస్తే పసుపు పంటకు బారిగ ధర దిగిపోయింది. గతం లో పసుపు సిజన్ విక్రయాలు చేస్తె 15 వేలు పలకగా ,ప్రస్తుతం 10 వేలు మాత్రమే పోతుంది. గిట్టుబాటు ధర లేక పసుపు పంటలకు పెట్టిన పెట్టుబడి గగనం గా మారింది. ప్రభుత్వం అలోచన చేయ్యాలి.

-రాధరపు దేవదాస్ (వేములకుర్తి )రైతు ఐక్యవేదిన నాయకులు

## మాజీ సీఈఓపై కలెక్టర్‌కు ఫిర్యాదు



**చురకలు విలేకరి, మల్లాపూర్, మార్చి 10 :** మల్లాపూర్ మండలంలోని సిరిపూర్ సహకార సంఘం మాజీ సీఈవోపై జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో సోమవారం ఫిర్యాదు చేశారు. సిరిపూర్ సహకార సంఘంలో మాజీ సీఈవో రూ.2కోట్ల 20లక్షల నిధుల దుర్వినియోగం చేశారని తెల్చారని, కానీ రూ.4కోట్ల దుర్వినియోగం జరిగిందని దీనిపై 13మంది డైరెక్టర్లు గుర్తించి డీసీవో తెలుపగా ఆయన ఆస్తులు కండిషనల్ అటాచ్మెంట్ చేయించారు. కానీ మెట్ పల్లి మండలం వేంపేట గ్రామంలోని సర్వే నెంబర్ 141/ఋ లో 1.02 ఎకరాలు సంఘంకి ఆటాచ్మెంట్ ఉండగా జిల్లా సహకార సంఘంలో ఉన్న డి ఆర్, తహసీల్దార్ మాజీ సీఈవో తో కలిసి ఇతరులపై ఇట్టి ఆస్తిని అక్రమ రిజిస్ట్రార్ చేసినారు. దీని విలువ సుమారు రూ.3కోట్లు ఉన్నందున దాన్ని రద్దు చేసి సంఘానికి బదలాయించి వేలం వేసి రికవరి చేసి సంఘాన్ని ఆదుకోవాలని కోరుతూ వారు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. డైరెక్టర్ లు సుధాకర్, రవి, గంగరాజం, దమయ్యా, రాజేశ్వర్, శ్రీనివాస్, మోహన్, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ నిబంధన విరుద్ధంగా ఇంటి నిర్మాణం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి ,మార్చి 10 :** మున్సిపల్ కార్యాలయంలో మెట్ పల్లి పట్టణ ఐదో వార్డు ఆర పేటకు చెందిన అబ్దుల్ కరీం మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. అబ్దుల్ కరీం ఇంటి వెనక సెట్ బ్యాక్ ప్రభుత్వ నిబంధన విరుద్ధంగా ఇంటి నిర్మాణం పనులు చేపట్టుతున్నారని వెంటనే మున్సిపల్ ఉన్నత అధికారులు నిర్మాణ పనులు ఆపలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

# ధర్మపురిలో ఘనంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

దక్షిణకాశిగా, హరిహర క్షేత్రంగా, నవనార సింహ క్షేత్రాలలో నొకటిగా పేరెన్నికగాని, పవిత్ర గోదావరి తీరాన వెలసి, పలు దేవాలయాల సముదాయంతో వరదాయినిగా, భక్తి ముక్తి ప్రదాయినిగా విశేష ప్రాచుర్యం పొందిన పుణ్య తీర్థమైన ధర్మపురి క్షేత్రంలో 13 రోజుల పాటు నిర్వ హించనున్న స్థానిక దైవాల బ్రహ్మోత్సవ వేడుకలు సోమవారం వైభవో పేతంగా ప్రారంభమైనాయి. ఉదయం మునుముందుగా దేవస్థానం నుండి ఈఓ శ్రీనివాస్, వేదవిదులు, అర్చకులు, సిబ్బంది మంగళ వాద్య సహితంగా యాజ్ఞికులు కందాలై పురుషోత్తమా చార్య, గృహానికి వెళ్ళి, బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఆహ్వానించారు. దేవస్థానానికి ఊరేగింపుగా తీసు కొచ్చాక, పురుషోత్తమా చార్యకు ఉత్సవ నిర్వహణ ఆచార్య బాధ్యతలు సంప్రదాయ రీతిలో అప్పగించారు. తహశీల్దార్ కృష్ణ చైతన్య, డీ ఈ ఈ రఘునందన్, సి ఐ రాం నర్సింహా రెడ్డి, ఎస్సా ఐ ఉదయ్ కుమార్, డీ సీ ఎం ఎస్ మాజీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,



మాజీ చైర్మన్ దినేష్, దేవస్థాన ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ జక్కు రవీందర్,ప్రభృతులు పాల్గొన్నారు. ఉప ప్రధానార్చకులు నేరేళ్ళ శ్రీనివాసాచార్య, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసా చార్య, వివిధ ఆలయాల అర్చకులు, అర్చక పురోహితులు ప్రభృతులు ఫాల్గుణ శుద్ధ ఏకాదశి ఉదయం శుభ ముహూర్తంలో సాంప్రదాయ రీతిలో ముందుగా అవబృథా పర్యంత సంకల్పాలు, అంకురార్పణ, కలశ స్థాపన విశ్వక్సేనారాధన, వాసుదేవ పుణ్యాహ వాచనాలు భగవత్, భాగవత



సమారాధనలు, ఉత్సవ మూర్తుల రక్షాబంధనం, నాందీ ముఖం, వరాహ తీర్థం తదితర ప్రత్యేక పూజలొనరించారు. బ్రహ్మోత్సవ సందర్భంగా దేవతలందరినీ ఆహ్వానించి మాతృకా పూజలు నిర్వహించి, అన్ని ఆలయాలలో బ్రహ్మ కలశ స్థాపనలు గావించారు. ఈఓ శ్రీనివాస్, అర్చకులకు దీక్షా వస్త్రాలను బహూకరించారు. సాయంత్రం శ్రీయోగానంద, ఉగ్ర నరసింహ శఠారిలను వేదపండితులు మంత్రోఛ్ఛారణల మధ్య మంగళ వాద్యాలు తోడు రాగా పురవీధుల గుండా ఊరేగింపు జరిపి వరాహ తీర్థం, తిరుమల తిరుపతి దేవస్థాన ధర్మశాల ప్రాంతాలకు వెళ్ళి, ఉత్సవాన్ని నిర్వహించి మృత్తికా సంగ్ర హణం, పుట్ట బంగారం కార్యక్రమాలను సాంప్రదాయ ప్రకారం నిర్వహించారు. దేవస్థానం ఎసి, ఈఓ శ్రీనివాస్, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను గావించారు. ధర్మపురి సిఐ రాం నర్సింహా రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ పర్యవేక్షణలో పోలీసు బందోబస్తు గురించి ఏర్పాట్లు చేశారు.

**కల్యాణానికి ప్రభుత్వ పట్టు వస్త్రాలు**

**రామ కిష్టయ్య సంగన భట్ల**

ధర్మపురి క్షేత్రంలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ఏటా నిర్వహించే లక్ష్మీ నరసింహ స్వామి, శ్రీవెంకటేశ్వర స్వామివారల కళ్యాణానికి పట్టు వస్త్రాలు అంద జేయడం జరుగుతున్నది. దక్షిణ కాశీగా, నవనారసింహ క్షేత్రాలలో ఉత్కృష్టమైనదిగా, హరిహర క్షేత్రంగా అనాదిగా భాసిల్లుతున్న ధర్మపురి క్షేత్రంలో బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన యోగ, ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ, శ్రీవేంకటేశ్వర మువ్వు స్వాముల కళ్యాణోత్సవానికి ప్రభుత్వం పక్షాన పట్టు వస్త్రాది కాను కల సమర్పణ దశాబ్దాల విజ్ఞప్తులకు గాను మాజీ రాష్ట్ర దేవాదాయ మంత్రి, బుగ్గారం చివరి ఎమ్మెల్యే జువ్వాడి రత్నాకర్ రావు కృషి ఫలితంగా చివరి క్షణంలో ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడి, పట్టు వస్త్రాలను నాటి నుండి జిల్లా కలెక్టర్లు అందించడం జరుగు తున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రెవెన్యూ (ఎండోమెంట్స్ 2) శాఖ ఉత్తర్వు సంఖ్య తేది 433/06.03.2009 ద్వారా సంబంధిత కార్య దర్శి వీర భద్రయ్య సంతకంతో వెలువడిన ఉత్తర్వుల ద్వారా పట్టు వస్త్రాల అందజేత జరుగుతున్నది. ప్రతి సంవత్సరం ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో నిర్వహించే మువ్వురు స్వాముల కళ్యాణాలకు ప్రభుత్వ పక్షాన పట్టు ధోవతులు, పంచెలు, అమ్మవార లకు పట్టు చీరలు, జాకెటు పీసులు జిల్లా కలెక్టర్ ద్వారా అంద జేస్తున్నారు. ఈక్రమంలో మంగళ వారం దేవస్థానంలో జరుగనున్న మువ్వురు స్వాముల కల్యాణాలకు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్... ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ప్రారంభమైన వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. దేవస్థానం మాజీ చైర్మన్, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, వెన్నెల దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.



# రైతులను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**-పసుపు రైతుల మహాధర్నాను విజయవంతం చేయాలి**
**-కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్**



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 10 :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయని, పసుపు రైతుల మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ అన్నారు. సోమవారం మెట్పల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోను సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పసుపుకు మద్దతు ధర ప్రకటించాలని, రైతులను కేవలం ఓటుబ్యాంకు రాజకీయాలకు వాడుకుంటున్న నాయకులకు బుద్ధి చెబుతామన్నారు. కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు పేరుతో రైతులను మోసం చేసిందని, క్వింటాల్ పసుపుకు రూ.15 వేల మద్దతు ధర ప్రకటించే వరకు రైతుల పక్షాన పోరాటం చేస్తామన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు రైతుల ఓట్ల కోసం ఎన్నికల సమయంలో తప్పుడు వాగ్దానాలు చేశాయన్నారు. నేడు మెట్పల్లిలో పసుపు రైతులు చేపట్టనున్న మహాధర్నా కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా నాయకులు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ నాయకులు, రైతు సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

**-టోల్ ఫ్రీ నంబర్ 1912ను సద్వినియోగం చేసుకోవాలి**
**-టీజీఎన్పీడిసిఎల్ ఎస్ఈ సాలియా నాయక్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 10 :** విద్యుత్ వినియోగ దారులకు, రైతులకు మరింత చేరువై వారికి మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తూన్నామని, విద్యుత్ ప్రమాదాల నివారణకు వారిలో అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని జగిత్యాల సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ సాలియా నాయక్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జీరో విద్యుత్ ప్రమాదాల లక్షంగా సర్కిల్ లోని డి.ఈ టెక్నికల్ అధికారులు సేఫ్టీ అధికారులు నియమించి వినియోగదారులకు విద్యుత్ ప్రమాదాల నివారణకు విస్తృత ప్రచారం కల్పించి వినియోగదారుల్లో చైతన్యం కలిపిస్తున్నామని వివరించారు. రైతులు , వినియోగదారులు ఎట్టి పరిస్థితిల్లో సంస్థ చేయవలసిన విద్యుత్ పనులు స్వంగా చేయకూడదని తెలిపారు. తెగిపడిన, వేలాడుతున్న, వదులుగా మరియు తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదు మరియు గమనించిన వెంటనే సంబంధిత విద్యుత్ సిబ్బందికి తెలియజేయాల న్నారు. బట్టలు ఆరవేసే జి.ఐ దండెము వైర్ల పై నుండి విద్యుత్ వైర్లు వెల్లడం వలన విద్యుత్ వైర్ల లో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని, కనుక ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలని , తద్వారా విద్యుత్ ప్రసారం కాకుండా విద్యుత్ ప్రమాదాలను నియంత్రించ వచన్నారు. ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని వివరించారు. కనుక విద్యుత్ సరఫరా వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెం లకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. పశువుల యాజమానులు మేతకు తీసుకు వెళ్ళినప్పుడు కరెంట్ ట్రాన్స్ఫార్మర్లు , స్థంబాలు దగ్గరికి వెళ్లకుండా కాపరి వాళ్ళు జాగ్రత్త వహించాలని కోరారు. ఇంటి వైరింగ్ కు సరైన ఎర్తింగ్ చేయండి మరియు నాణ్యమైన ప్లగ్గులు మరియు సెల్ ఫోన్ చార్జర్లను ఉపయోగించాలన్నారు. సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడం వలన షాక్ కు గురై చనిపోతున్నారని, దయచేసి చార్జింగ్ బంద్ చేసి మాట్లాడవలసిందిగా వినియోగదారులను కోరారు.ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్ కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టు కోరాదని, షాక్ కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని (కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువులను వాడడమే సరియైన పరిష్కారమన్నారు. వినియోగ దారుల గృహాలలోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల , నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు స్విచ్ బోర్డు/మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించక పోవడం వలన విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయన్నారు. రైతులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయని, కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమర పాటుతో తాకకూడదని, వ్యవసాయ పంపుసెట్లను మరియు స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయాలని, విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగు తాయన్నారు.ఎర్త్ చేయబడని మోటార్లు, స్టార్టర్లు,జి.ఐ.పైపులు ఫుట్ వాల్వు తాకడం అత్యంత ప్రమాదకరమని, ఎర్తింగ్ అనేది చాలా సులభంగా చేసుకోవచ్చన్నారు. రైతులు, వినియోగ దారులు స్వయంగా తమ సొంత కరెంట్ పనులను చేసుకొని నిండు ప్రాణాలు కోల్పోతున్నారని, చాలా బాధాకరమని, అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ తో పనులు చేయించుకోవాల న్నారు.విద్యుత్ కంచెల వలన రైతులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయని,కావున రైతులు అప్రమతంగా ఉండాలని, ఎవరైనా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని కోరారు. విద్యుత్ కంచె ఏర్పాటు చేసిన చట్ట రీత్యా నేరమని, ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అనధికారంగా ఫ్యూజులు మార్చడం, రిపేరుచేయడం, ఎబి స్విచ్లు ఆపరేట్ చేయడం మరియు కాలిన తీగలను సరిచేయడం ప్రమాద కరమన్నారు.గ్రామీణ వినియోగదారులు తమ పరిధిలోని క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇంజనీర్ , సెక్షన్ ఆఫీసర్ గార్లను సంప్రదించి వారి సేవలను పొందాలన్నారు. ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన 1912 టోల్ ఫ్రీ నంబర్ కు సంప్రదించాలని కోరారు.

# నృసింహుని బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 10 :** ధర్మపురి క్షేత్రంలోని లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు సోమవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్, వేదపండితులు, అర్చకులు, సిబ్బంది కలిసి యజ్ఞాచార్యులు కందాలై పురుషోత్తమాచార్యుల ఇంటికి వెళ్లి ఉత్సవాలకు ఆహ్వానించారు. ఉత్సవాల కోసం ఆలయం పక్షాన ఈవో అర్చకులకు దీక్షా వ.. లు సమర్పించారు. అనంతరం స్థానిక శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయంలో ఆలయ వేదపండితులు అంకురార్పణ, కలశ స్థాపన, ప్రత్యేక పూజలు జరిపారు. అలాగే లక్ష్మీనృసింహస్వామి, అనుబంధ ఆలయాల్లో కలశ విశ్వక్ సేన, వాసుదేవ, పుణ్య హవచనం, తదితర పూజలు జరిపారు. ఉత్సవమూర్తులకు రక్షాబంధనం చేసి మాతృకా పూజలు జరిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సాయంత్రం లక్ష్మీ నృసింహ స్వామి, వేంకటేశ్వర స్వామి వార్ల ఉత్సవమూర్తులను సేవలపై ఆసీనులు చేసి వరహాతీర్థం, పుట్ట బంగారం కోసం తీసుకువెళ్లారు. చింతామణి చెరువు వద్ద హారతి పూజలు జరిపారు. అనంతరం అక్కడే మట్టిని తవ్వి ఆలయాలకు పుట్ట బంగారం తీసుకు వచ్చారు. భక్తులు కూడ అత్యంత భక్తి శ్రద్దలతో పూజలు జరిపి మట్టిని స్వీకరించారు. స్వామి వారలను దర్శనం చేసుకున్నారు. స్వామి వార్ల సేవలను తిరిగి ఆలయాలకు తీసుక రాగా దారి పొడవుగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతోనే ఇంటిగ్రేటెడ్ పాఠశాల



**చురకలు విలేకరి, కొడిమ్యాల, మార్చి 10 :** చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక చొరవతోనే చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల పాఠశాల ఏర్పాటు అవుతుందని మల్యాల ఏఎంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 55 నియోజకవర్గాల్లో మొదటి విడతలో భాగంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు 25 ఎకరాల విస్తీర్ణంలో రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేయముందన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక చొరవతోనే చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల పాఠశాల ఏర్పాటు అవుతుందని, పాఠశాల ఏర్పాటుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మరణించిన పోలీసు కుటుంబాలకు పూర్తి సహకారం అందిస్తాం

**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 10 :** మరణించిన పోలీసు కుటుంబాలకు పూర్తి సహకారం అందిస్తామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ కంట్రోల్ రూమ్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున రమణా గుండె పోటుతో మరణించగా వారి కుటుంబానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ భద్రత పథకం, కార్పస్ ఫండ్ కింద మంజూరు కాబడిన రూ.7,56,000 సంబంధించిన రెండు చెక్కులను హెడ్ కానిస్టేబుల్ రమణ భార్య, కుమారునికి అందజేశారు.రమణా కుటుంబానికి ప్రభుత్వం తరుపున అందాల్సిన బకాయిలను త్వరితగతిన అందజేసే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. ఏదైనా సమస్య వస్తే నేరుగా సంప్రదించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శశికళ, సూపరింటెండెంట్ నయీమ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య పాల్గొన్నారు.

## పద్మశాలి సేవా సంఘం నూతన అధ్యక్ష కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



**చురకలు ప్రతినిధి,మెట్పల్లి,మార్చ్10 :** తొమ్మిదో వార్డు పద్మశాలి సేవా సంఘం నూతన అధ్యక్ష కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది.నూతన అధ్యక్షులుగా మాసపత్రి భూపతి ఉపాధ్యక్షులుగా .గుంటుక హనుమాన్లు . కార్యదర్శిగా చిలివేరి శ్రీనివాస్ కోశాధికారిగా పసునూరి ఆనందు ప్రచార కార్యదర్శిగా పొన్న భూపతి గౌరవ అధ్యక్షులుగా రాంపల్లి రమేష్, సంకు గంగాధర్. సలహాదారులు అంజయ్య జ్ఞానేశ్వర్ చాట్ల గణేష్ సుధాకర్ రాధా స్వరూప కార్యవర్గ సభ్యులుగా రమేష్, నరేష్, సంతోష్, సుదర్శన్, శ్యామ్, విక్రం,మోహన్ ,మధు, శ్రీనివాస్ నాగేషు ఏకగ్రీవంగా ఎన్నికైనారు వీరిని సంఘ సభ్యులు అభినందించి సన్మానం చేశారు. తమను ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బాలికలు, స్త్రీలపై జరిగే హింసను ఆపుదాం

**-వారందరికీ అండగా ఉందాం**
**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 10 :** పెద్దపల్లి పట్టణ కేంద్రం లోని రంగంపల్లి లో తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు , వికలాంగుల మరియు వయోవృద్ధుల శాఖ వారితో మిషన్ శక్తి గ్రాంట్ ద్వారా ?48 లక్షల రూపాయల తో నూతనంగా నిర్మించిన సఖీ కేంద్రాన్ని స్థానిక అధికారులతో, నాయకులతో కలిసి పెద్దపల్లి శాసన సభ్యులుచింతకుంట విజయరమణారావు ప్రారంభించారు.ముందుగా సఖీ కేంద్రం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు కి అర్చకులు మరియు అధికారులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో డీఎండబ్ల్యూ వేణు గోపాల్,ప్రభుత్వ అధికారులు మరియు పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణితో సమస్యలు పరిష్కారం

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**-మొత్తం 153 దరఖాస్తుల స్వీకరణ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 10 :** ప్రజావాణిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో సోమవారం ప్రజావాణి నిర్వహించి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్లో పెట్టవద్దని స్పష్టం చేశారు. మొత్తం 153 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ 62, సిరిసిల్ల మున్సిపల్ 22, సెస్ 3,ఉపాధి కల్పన శాఖకు 11, మైన్స్ 5, జిల్లా వైద్యాధికారి 3, వ్యవసాయ శాఖకు 2, ఎల్ డీ ఎం 1, ఈఓ వేములవాడ 1, జిల్లా పౌర సరఫరాల అధికారి 2, జిల్లా సంక్షేమ అధికారి కి 8, డీపీఆర్ఈ 2, ఎస్డీసీ 3, విద్యా శాఖకు 5, ఎంపీడీవో గంభీ రావు పేటకు 3, ఎల్లారెడ్డిపేట, కోనరావుపేట, చందుర్తికి 2,, ఎస్ సీ కార్పొరేషన్ కు 3, మున్సిపల్ కమిషనర్ వేములవాడ 2, ఎంపీడీవో వేములవాడ రూరల్, బోయినపల్లి, తంగల్ల పల్లి, ముస్తాబాద్ కు 1, ఎస్పీ ఆఫీస్, సీ పీ ఓ, హౌండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, నీటి పారుదల శాఖకు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి.ప్రజావాణిలో సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధా భాయ్, డీఆర్డీ ఓ శేషాద్రి, వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలి

**-మిషన్ భగీరథ అధికారులకు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి ఆదేశం**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 10 :** వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. మానకొండూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఆయన మిషన్ భగీరథ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.వేసవిలో మంచినీటి సమస్య నివారణ కోసం అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో మంచినీరు సరఫరా చేసేందుకు కృషి చేయాలన్నారు. నీటి సరఫరాలో సమస్య ఎదురైనప్పుడే వెంటనే స్పందించి ఆ సమస్యను పరిష్కరించాల న్నారు.నీటి ఎద్దడి ఏర్పడితే ట్యాంకర్ల ద్వారా మంచి నీరు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా మంచినీరు వృథా చేయొద్దని, ఈ విషయంలో ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో మిషన్ భగీరథ పర్యవేక్షక ఇంజినీర్ కె.రాములు,మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరలక్ష్మి, గ్రిడ్ కార్యనిర్వాహక ఇంజినీర్ జె.రాం కుమార్, ఇంట్రా కార్యనిర్వాహక ఇంజినీర్ పి.అంజన్ రావు, మిషన్ భగీరథ గ్రిడ్ డీఈ ప్రసాద్ కుమార్, ఇంట్రా డీఈ శ్రీనివాస్, మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ అనిల్ కుమార్, ఇంట్రాఏఈ వి.నవీన్, ఎంపీవో కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కోడ్ ముగిసిన ముసుగు తొలగించరా...?


**-మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై యూత్ కాంగ్రెస్ నేతల నిరసన**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చ్ 10 :** కరీంనగర్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ ముగిసిన జాతీయ నాయకుల విగ్రహాలకు వేసిన ముసుగును మున్సిపల్ అధికారులు తొలగించకపోవడంపై యూత్ కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా అన్ని రాజకీయలో నాయకల విగ్రహాలకు మున్సిపల్ అధికారులు బట్టతో కప్పడం జరిగింది. కాని ఎలక్షన్ కోడ్ పూర్తి అయినంక కూడ నగరంలోని స్థానిక రాజ్య చౌక్ ప్రాంతంలోని రాజీవ్ గాంధీ విగ్రహం పై ముసుగును తొలగించలేదు. ఈ విషయాన్ని గ్రహించిన యూత్ కాంగ్రెస్ మాజీ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఖలీమ్, సెక్రటరీ అసెంబ్లీ సద్దాం హుస్సేన్ తో కలిసి వెంటనే స్పందించి రాజీవ్ గాంధీ విగ్రహం మీద కప్పిన బట్ట తీసేసి తుడిసి పూలు మాల దండ వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మాజీ అసెంబ్లీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు మాజీ మహమ్మద్ కలీం,సద్దాం ఇమ్రాన్,శభాష్,జకి,పాల్గొన్నారు.

## పెన్సిల్ స్కెచ్ అదుర్స్

**-బీటెక్ స్టూడెంట్ ప్రతిభ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 10 :** పెన్సిల్స్ తో డ్రాయింగ్ చేస్తూ ప్రతిభను కనబరుస్తూ బీటెక్ చదువుతూ అందరి ప్రశంసలు పొందుతున్న శ్రీ వివేక్. ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామానికి చెందిన కవి, రచయిత వాసర వేణి పరుశరాములు కుమారుడు శ్రీ వివేక్ బాసర ట్రిబుల్ ఐటీ లో ఇంజనీరింగ్ సెకండియర్ చదువుతున్నాడు. తన చిన్నతనం నుండే డ్రాయింగ్ పై మక్కువ ఉండటంతో క్రికెట్ ప్లేయర్స్ తో పాటు, సినిమా హీరోలయి, మహనీయుల ఫోటోలు, కుటుంబ సభ్యుల ఫోటోలు ఇలా అందరివి పెన్సిల్తో డ్రాయింగ్ చేస్తూ తన ప్రతిభను వెలికితీస్తున్నాడు. తన తండ్రి కవి, రచయితగా ఇప్పటివరకు 12 పుస్తకాలను రాసి ఆవిష్కరించాడు. తన కుమారుడు బీటెక్ చదువుతూ డ్రాయింగ్ లో రాణిస్తుండడం ఆనందంగా ఉందని అదే విధంగా తన రెండో కూతురు బీఎస్సీ అనస్తిసియా సిద్దిపేటలో చేస్తుందని చెప్పారు.

## ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

**-జిల్లా కలెక్టర్కు వినతి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 10 :** పెద్దపల్లి మండలం నిట్టూర్ ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు లింగమల్ల శంకరయ్యపై విధించిన సస్పెన్షన్ ఎత్తివేయాలని మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి కైలాసం డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా విద్యాశాఖాధికారి మాధవి లకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. పాఠశాలలోని ఉపాధ్యాయులే విధ్యార్థులు, గ్రామస్థులతో ఆందోళన చేయించి శంకరయ్యపై తప్పుడు పిర్యాదులు చేశారని వినతిపత్రాలు పేర్కొన్నారు. పాఠశాలకు చెందిన ముగ్గురు ఉపాధ్యాయులపై కేసు నమోదయ్యిందని, వారిని అరెస్టు చేసి, సస్పెండ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్, కండె కరుణాకర్, ప్రశాంత్, చలిగంటి శ్రీనివాస్, కల్వల రాజేష్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వ విద్యార్థుల సమ్మేళనం...



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 10 :** వీణవంక మండలం చల్లూరు జిల్లా పరిషత్ పాఠశాలలో 1996నుంచి 2001 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఇక్కడ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్నవారు అందరూ హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. పూర్వపు విద్యార్థులు నాటి ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని పాఠశాలలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు రాంకుమార్ జ్యోతి ప్రజ్వలన ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ చాలా సంవత్సరాల తర్వాత అప్పట్లో చదువుకున్న మిత్రులను కలవడం చాలా సంతోషకరమని ఈ పాఠశాలల్లో చదివి కొందరు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రైవేటు రంగాల్లో రాజకీయ రంగాల్లో రాణిస్తున్నామని క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తామని అన్నారు. తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులు శాంతి కుమార్ సింగ్, రాంకుమార్,సత్యం రాజు , శ్రీధర్, సురేందర్, ఎస్. వెంకటేశ్వర్లు, సుదర్శన్ , రాజి రెడ్డి,రవి,వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, రాణి జయ ప్రద తదితర ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల పూర్వ విద్యార్థులు జనార్ధన్, మల్లారెడ్డి, సంతోష్,ప్రవీణ్, దేవదాస్, రమేష్,నతానియల్,రాం రెడ్డి,పుల్లారెడ్డి,స్వాతి,సునీత,అర్చన, స్వప్న పాల్గొన్నారు.

# విగ్రహాలను ఆవిష్కరించకుంటే పోరాటం ఉధృతం చేస్తాం

**-పొలిటికల్ జెఏసి నేతలు**

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 10 :** తిమ్మాపూర్ మండల కేంద్రంలో నెలకొల్పిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్,మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం విగ్రహాలను ముసుగులు తొలగించి ఆవిష్కరించకుంటే పోరాటాన్ని ఉధృతం చేయాలని రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించిన మాజీ జెడ్పీటిసి ఇనుకొండ జితేందర్ రెడ్డి పొలిటికల్ జేఏసీ నేతలకు సూచించారు.తిమ్మాపూర్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం పక్కన రిలే నిరాహారదీక్షలను సోమవారం సాంబారి కొమురయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జెఏసి,నాయకులు మాట్లాడుతూ గత రెండేళ్ల క్రితం మండల కేంద్రంలో నెలకొల్పిన మహనీయుల విగ్రహాలను




ఆవిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జెఏసి ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు దశలవారీగా వినతి పత్రాలు సమర్పించామని అధికారులు గానీ ప్రజాప్రతినిధులు గానీ ఇంతవరకు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాజ్యాంగ నిర్మాత,ఉప ప్రధాని విగ్రహాలను ముసుగులు వేసి అవమాన పరచడం సమంజసం కాదని, ఇప్పటికైనా అధికారులకు సానుకూలంగా స్పందించి ముసుగులు తొలగించి ఆవిష్కరించేందుకు సహకరించాలని కోరారు.లేనిపక్షంలో మండలంలోని అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేసి,చైతన్యం కలిగించి మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించే వరకు రిలే నిరాహారదీక్షలు కొనసాగిస్తూనే, పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని పొలిటికల్ జేఏసీ నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు వంతడుపుల సంపత్,సుగుర్తి జగదీశ్వరా చారి,దుంద్ర రాజయ్య యాదవ్, మాతంగి శంకర్,సముద్రాల లక్ష్మన్, బోయిని కొమురయ్య,దమ్మనేని నర్సింగరావు,మాతంగి అశోక్,పాశం అశోక్ రెడ్డి,కనకం రాములు,పారునంది జలపతి,ఎల్కపెల్లి సంపత్,వడ్లూరి శంకర్, మాతంగి లక్ష్మన్,కన్నం లక్ష్మన్, ఎల్కపెల్లి సిద్దార్థ్,తాటి పెల్లి సంపత్, ఉప్పులేటి రాజు,పడాల ప్రసాద్ గౌడ్, గంగిపెల్లి సంపత్,గాజ సాగర్,ఎడ్ల భూంరెడ్డి,సంగుపట్ల మల్లేశం,బోయిని తిరుపతి తదితరులతో సుమారు పాటు 60 మంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 33 జిల్లాల్లో భారీ రక్తదాన శిబిరాల నిర్వహణ

**-పోస్టర్‌ను ఆవిష్కరించిన శాతవాహన యూనివర్సిటీ విసి ఉమేష్ కుమార్**

**చురకలు ప్రతినిధి కరీంనగర్, మార్చి 10 :**

ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు , యువ వీరకిశోరాల బలిదాన దినోత్సవం సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతిని పురస్కరించుకొని నిఫా ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాల్లో ఈనెల 16 నుండి 23వ తేదీ వరకు చేపట్టనున్న రక్తదాన శిబిరాల నిర్వహణ పోస్టర్ ను సోమవారం రోజున శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యు ఉమేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఉమేష్



కుమార్ మాట్లాడుతూ ఆనాడు దేశం కోసం, బ్రిటిష్ పాలన కబంధహస్తాల నుండి దేశాన్ని రక్షించుకోవడానికి ప్రాణాలర్పించి , త్యాగధనులైన ఎందరో మహానుభావులు ఉన్నారని , వారు దేశం కోసం చేసిన త్యాగాలు మరవలేవన్నారు. వారి స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అలాగే దేశ సమైక్యత , సమగ్రతను కాపాడుతూ సాంస్కృతిక సాంప్రదాయాలను రక్షించుకోవాల్సిన బాధ్యత యువతపైనే ఉందన్నారు. నిఫా అధ్యక్ష, కార్యదర్శులు కే యాదవ రాజు, కోలగని శ్రీనివాస్ లు స్వాతంత్ర సమరయోధులు సర్దార్ భగత్ సింగ్ , రాజ్ గురు , సుఖ దేవ్ ల 94వ వర్ధంతినిపురస్కరించుకొని అంతర్జాతీయ స్థాయిలో 20 దేశాలలో,భారతదేశం లో 28 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు,800 జిల్లాలలో మార్చి 16 నుండి 23 వరకు అంతర్జాతీయ రక్తదాన శిబిరాల నిర్వాహనకు ఏర్పాట్లు జరుగుతు న్నాయన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ యూత్ ప్రాజెక్ట్ , నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్ అండ్ ఆక్టివిటీస్ ,వివిధ కళాశాలల జాతీయ సేవా పథక బాధ్యులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్స్, వివిధ స్వచ్ఛంద సంఘాలు, యువజన సంఘాల సహకారంతో 150 రక్తదాన శిబిరాలను తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలలో భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్టర్ జె రవికుమార్, ఓ ఎస్ డి . డి ఆర్ హరికాంత్ , ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ గోపికృష్ణ, నిఫా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గొల్లె తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే

# లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 10 ఫిర్యాదులు స్వీకరణ -ఎస్పీ మహేష్. బి.గితే.**

**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పేట మార్చి 10 :** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే తెలిపారు.సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి



వచ్చిన అర్జీదారుల నుండి 10 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# జిల్లా పంచాయతీ అధికారిగా షర్ఫుద్దీన్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 10 :** జిల్లా పంచాయతీ అధికారి(డీపీఓ) గా షర్ఫుద్దీన్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పలువురు జిల్లా పంచాయతీ అధికారులను బదిలీ, అలాగే డివిజనల్ పంచాయతీ అధికారులకు జిల్లా పంచాయతీ అధికారిగా (రీడిప్లయోడ్) తిరిగి నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో హన్మకొండ జిల్లా పరకాల డివిజనల్ పంచాయతీ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న షర్ఫుద్దీన్ రాజన్న సిరిసిల్ల జిల్లా పంచాయతీ అధికారిగా (రీడిప్లయోడ్) తిరిగి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ మేరకు ఆయన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను శుక్రవారం కలిసి విధుల్లో చేరారు.

# అంబేద్కర్ విగ్రహంపై చెప్పుల దండ వేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చ్ 10 :** కరీంనగర్ జిల్లా మహానాడు ఆధ్వర్యంలో 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో గురువారం రాత్రి జగిత్యాల జిల్లాలోని సారంగపూర్ మండలం నాగునూర్ గ్రామంలో దుండగులు ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా. బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహం పైన చెప్పుల దండ వేసి అవమానపరచడం చాలా దారుణమని, వారి పై కఠిన చర్యలు తీసుకోవాలనీ కరీంనగర్ 2 టౌన్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. ఇలాంటి సంఘటనలు యావత్ భారతదేశంకు దిగ్భ్రాంతి చెందే అంశం. నిందితుల ఎంతటి వారైనా వెనక ఎంత పెద్ద వ్యక్తులు ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి వారి పైన దేశద్రోహం కేసు నమోదు చేయాలని 2 టౌన్ సి.ఐ గారిని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు కడే శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక అంజనేయులు రాష్ట్ర నాయకులు దామెర సత్యం,చిలుక రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మంథని జపాన్ షిటోరియో కరాటే విద్యార్థుల ప్రతిభ




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 10 :** జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మంథని జపాన్ షిటోరియో కరాటే విద్యార్థుల ప్రతిభ ఆదివారం రోజున పెద్దపల్లి లోని ఎం బి గార్డెన్ లో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో శిక్షకులు కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలో మంథని కి చెందిన జపాన్ షిటోరియో కరాటే అకాడమీ విద్యార్థులు సబ్ జూనియర్స్ కథ మరియు కుమితే విభాగంలో బంగారు వెండి కాంస్య పథకాలు సాధించారు. బంగారు పథకాలు సాధించిన విద్యార్థులు బండారి మణికంఠ, ఎం శివ, బాసాని మనీ హర్, డి అక్షిత వెండి పథకాలు సాధించిన వారు జడగాల మనస్వి, వి అద్వితి, కాంస్య పథకాలు సాధించిన వారు జడగల సహస్ర, బొగ్గుల మనోజ్ఞ, పథకాలు సాధించిన వారిని జపాన్ షిటోరియో కరాటే జాతీయ ఉపాధ్యక్షులు పాలకుర్తి పాపయ్య, రాష్ట్ర కార్యనిర్వాన అధ్యక్షులు గుంటుపల్లి సమ్మయ్య, ఇన్స్ స్పెక్టర్స్ నాగిల్లి రాకేష్, జడగల శివాని, కావేటి శివ గణేష్, మెట్టు హాసిని లు అభినందించారు.

# చొప్పదండి సొసైటీలో జనరిక్ మందుల దుకాణం ప్రారంభం

**-సొసైటీ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, మార్చి 10 :** ఉభయ తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటిసారిగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో నడిచే జనరిక్ మెడికల్ షాపు ను సోమవారం రోజున చొప్పదండి సొసైటీ అధ్యక్షులు వెలమ మల్లారెడ్డి ప్రారంభించారు.చొప్పదండి పరిసర ప్రజలకు అత్యంత తక్కువ ధరకు నాణ్యమైన ఔషధాలు అందించడానికి లాభాపేక్ష లేకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కట్టుబడి ఉందని, కేవలం చొప్పదండి మండలం వారే కాక చుట్టుపక్కల ఉన్న ప్రజలందరూ చొప్పదండి వ్యవసాయ మార్కెట్ రోడ్డులో ఉన్న సంగం మెడికల్ షాపును వినియోగించుకొని , తక్కువ ధరకు మెడిసిన్స్ పొందవచ్చని వెల్మ మల్లారెడ్డి అన్నారు.దేశంలోనే నెంబర్ వన్ వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం గా ఉన్న చొప్పదండి వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటిగా తమ పాలకవర్గం ఆధ్వర్యంలో చవక ధరల నాణ్యమైన మందుల దుకాణం ప్రారంభించడం ఆనందకరంగా ఉందని, ఇందుకు అనుమతులు రావడానికి అన్ని విధాలుగా సహకరించి సమన్వయం చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌కి చొప్పదండి మండల మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కేంద్ర మోడీ ప్రభుత్వ జనరిక్ మెడికల్ షాపును మొట్ట మొదటిసారిగా తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి, ముఖ్య కార్య నిర్వహణ అధికారి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ ముద్దం మహేష్ గౌడ్ , సింగిల్ విండో డైరెక్టర్ లందరికీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని మాజీ ప్రజా ప్రతి నిధులు, బిజెపి నాయకులు,శాలు వాలు కప్పి ఘనంగాసన్మానించారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం భూంరెడ్డి, గుంటి మల్లయ్య, క్యాతం పురుషోత్తం. మాజీ జడ్పీటిసి ఇప్పనపల్లి సాంబయ్య, మాజీ ఎంపీటీసీ లు బత్తుల లక్ష్మీనారాయణ, తోట కోటేశ్,మాజీ సర్పంచ్ లు వెల్మ నాగిరెడ్డి, శ్రీనివాసరెడ్డి,రమణారెడ్డి, అర్నకొండ సింగిల్ విండో చైర్మన్ మినుపాల తిరుపతి రావు, డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి, కోస్న తిరుపతి రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి,నాంపల్లి మల్లయ్య, దుర్గం పద్మ,మంగళారపు మల్లారెడ్డి, సత్తూ నర్సయ్య, లంబు రాజిరెడ్డి, రెవెల్లి బాలయ్య,మాజీ కౌన్సిలర్ లు, దండే కృష్ణ, మాదూరి శ్రీనివాస్ నలు మాచు రామకృష్ణ, రైతులు గుర్రం నంది రెడ్డి రాజశేఖర్ రెడ్డి ,రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, రాములు మల్లయ్య ,శేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.

జనరిక్ మెడికల్ షాపు ప్రారంభానికి తోడ్పడ్డ మండల మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ని సత్కరించిన చొప్పదండి సొసైటీ చైర్మన్, పాలక వర్గం...... చొప్పదండి ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో జనరిక్ మెడికల్ షాపు ఏర్పాటులో తోడ్పాటు అందించిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు , చొప్పదండి మండల ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ని సొసైటీ ఛైర్మెన్ వెల్మ మల్లారెడ్డి , పాలకవర్గం సభ్యులు ఘనంగా సన్మానించి, శాలువా తో సత్కరించి కృతజ్ఞతలు తెలియచేశారు.

# రామగుండం సిపిగా బాధ్యతలు స్వీకరించిన అంబర్ కిషోర్ ఝు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 10 :** రామగుండం పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్ గా అంబర్ కిషోర్ ఝూ ., డిఐజి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝూ ఐపిఎస్., డి ఐ జి పోలీస్ కమీషనరేట్ చేరుకొని సాయుధ పోలీసులు వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న నూతన పోలీస్ కమిషనర్ పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐజి నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., , పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్ మరియు పోలీస్ కమిషనరేట్ కు చెందిన ఇతర పోలీస్ అధికారులు నూతన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ని మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం 24 గంటల పాటు పనిచేయ డానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సత్ప్రవర్తన, మంచి నడవడిక కలిగిన వారికీ, ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడంతోపాటు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాము. నూతన టెక్నాలజీని నేరాల నియంత్రణకు కృషి చేస్తాము. ల్యాండ్ మాఫియా, డ్రగ్స్, గంజాయి రవాణా పట్ల ఉక్కు పాదం మోపుతాం. కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల ప్రజల సహకారంతో ముందుకెళ్తాము. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజల సమస్యలను త్వరిత గతిన పరిష్కరిస్తూ , చట్ట పరిది లో సామాన్య మానవునికి న్యాయం జరిగేలా చూస్తామని , ఏవైన ఇబ్బం దులు ఎదురైతే నేరుగా అందుబాటులో వున్న డీసీపీలతో పాటు తనను కూడా నేరుగా కలువ వచ్చని వారికీ అండగా పనిచేస్తాం అన్నారు.2009 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన అంబర్ కిషోర్ ఝూ 2011 లో మొదటగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎ.ఎస్పీగాను 2012 వరంగల్ ఓఎస్ డి గా, అదనపు ఎస్పీగా పనిచేయడంతో పాటు 2014లో వరంగల్ ఎస్పీగా పనిచేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం భద్రాద్రి కొత్తగూడెం తోలి ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. అలాగే 2018లో హైదరాబాద్ సౌత్ జోన్ డిసిపిగాను ఇదే సంవత్సరంలో కేంద్ర సర్వీసుల్లో విధులు నిర్వహించారు. గతేడాది ఫిబ్రవరిలో డీఐజీగా పదోన్నతి పొంది రాచకొండ జాయింట్ సీపీగా పనిచేశారు. అనంతరం వరంగల్ సీపీగా పనిచేశారు. ప్రస్తుతం రామగుండం పోలీస్ కమీషనర్ గా నియమించబడ్డారు.నూతన సిపిని మర్యాదపూర్వకంగా అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డీసీపీ పి .కరుణకార్ , పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఏ ఆర్ ఏసీపీ లు, ఆర్.ఐలు ఇతర విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది ఉన్నారు.

# పూజా సామాగ్రికి అమ్మడానికి టెండర్ పూర్తి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 10 :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివార స్వామి ఆలయం వద్ద టెంకా యలు పూజా సామాగ్రి అమ్ముటకు 600600 రూపాయలు టెండర్ ద్వారా వచ్చినట్లు ఆలయ ఈవో కోసన కాంతారెడ్డి తెలిపారు. సోమవారం టెండర్ వేయగా రెండు సంవత్సరాల గాను ఆరు లక్షల రూపాయలు రావడం జరిగిందని తెలిపారు. పూజా సామాగ్రి తో పాటు టెంకాయలు అమ్మడం మరియు ఆలయ ప్రాంగణంలో భక్తులు కొట్టిన టెంకాయలు ప్రోగు చేసుకొను టకు ఈ రూపాయలు వచ్చినట్లు పేర్కొన్నారు. అలాగే కిరాణా సామాన్ల టెండర్ ఎక్కువ ధర వేయడంతో అటెండర్ ను రద్దు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పరిశీలక్కులుగా పి సత్యనారాయణ హాజరయ్యారు.

## జిల్లా ఎస్పీని కలిసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మీ ప్రసాద్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 10 :** రాజన్న సిరిసిల్ల జిల్లాకు నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గీతే మహేష్ బాబా సాహెబ్ ను సోమవారం ఫస్ట్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మి ప్రసాద్ మర్యాదపూర్వకం గాకలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా ఎస్పిని జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంటం శ్రీనివాస్, జూనియర్ కోర్టు పబ్లిక్ ప్రాసి క్యూటర్ సతీష్ ప్రిన్సిపల్ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సందీప్ మర్యాదగా పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.జిల్లా ఎస్పీని కలిసిన కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా కమిటీ రాజన్న సిరిసిల్లా జిల్లా ఎస్పి గీతే మహేష్ బాబా సాహెబ్ ను కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ తరుపున జిల్లా చైర్మన్ ఇరుకుల్ల అశ్విన్, వైస్ ప్రెసిడెంట్ కొండాపురం వెంకట్ రెడ్డి ,జాయింట్ కన్వీనర్ కడగండ్ల తిరుపతి .మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

## పాత్రికేయునికి ఆర్థిక సహాయం అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 10 :** జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్ట్ బందెల రాజశేఖర్ కు ఆర్థిక సహాయం అందజేశారు. పెద్దపల్లి జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో ప్రమాదంలో గాయపడిన సీనియర్ జర్నలిస్ట్ బందెల రాజశేఖర్ ను సోమవారం తన స్వగ్రామమైన కాల్వ శ్రీరాంపూర్ మండలం చిన్న రాత్ పల్లి గ్రామంలో పరామర్శించారు. రాజశేఖర్ జనవరి నెలలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి తన కుడికాలు కోల్పోవడం జరిగింది. జిల్లా అధికారులు రాజశేఖర్ ప్రమాదం గురించి, ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. రాజశేఖర్ కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. మనో ధైర్యాన్ని కోల్పోకుండా ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా రూపాయలు 50వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారుల సంఘం అధ్యక్షులు, జిల్లా మార్కెటింగ్ అధికారి పడిగల ప్రవీణ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి లు అందజేశారు.

## షష్టిపూర్తి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ పాత్రికేయుడు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 10 :** కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కే రాజమల్లు షష్టిపూర్తి కార్యక్రమానికి సీనియర్ పాత్రికేయుడు పాటు అతని పదవ తరగతి పలనాటి విద్యార్థులు పాల్గొన్నారు.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోని ఎన్టీపీసీలో జరిగిన రాజమల్లు షష్టిపూర్తి జరగగా 1979 -80 లో కమాన్ పూర్ లో ఆలనాడు విద్యను అభ్యసించిన తోటి మిత్రులు పాల్గొని దంపతుల ఇద్దరికీ శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం కాశిపేట ఉపేందర్. దాస్యం రవీందర్ రిటైర్డ్ ఎస్ఐ, ఆ రెల్లి వీరమల్లు, దపేట రాములు, ఎం వెంకటరెడ్డి, కొలిపాక మల్లయ్య, ఎలకలపల్లి కృష్ణారెడ్డి , సబితం మహేందర్, జబ్బర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు

# జి.కె ఒలంపియాడ్లో అత్యుత్తమ ఫలితాలు



చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చ్ 10 : విద్యార్థులకు సామాజిక అవగాహన చాలా అవసరమని మరియు దానిద్వారా సమాజం గురించి అవగాహన పెరుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో నిర్వహించినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పలు పోటీ పరీక్షలలో జనరల్ నాలెడ్జ్ చాలా కీలకంగా వ్యవహరిస్తుందని మరియు వాటిలో విజయాలు సాధించడానికై ఎంతగానో ఉపకరిస్తుందని వారు అభిప్రాయ పడ్డారు. ప్రతి విద్యార్థి సమాజంలోని విషయాలను సమగ్రంగా సముచితంగా తెలుసుకోవాలని వారు చెప్పారు. ఇందులోని విషయాలు కేవలం ఇప్పటికే కాకుండా రాబోయే రోజులకు కూడా చాలా ఉపయోగపడుతుందని చెప్పారు. విద్యార్థులు జి.కె.లోని విషయాలను క్రమం తప్పకుండా పుస్తకపఠనం మరియు వార్తా పత్రికలను చదవడం ద్వారా పెంపొందించుకోవాలని మరియు వివిధ సంస్థల వారు నిర్వహించేటువంటి పలు ప్రతిభా పరీక్షలలో ఘన విజయాలు సాధించి ఇతరులకు దీటుగా నిలవాలని తెలియజేశారు.ఈ క్రమంలో గత నెలలో న్యూఢిల్లీ కి చెందిన పోటీ పరీక్షల సంస్థ అయిన గ్లోబల్ ఇండియా ఫౌండేషన్ వారు నిర్వహించినటువంటి పాఠశాల స్థాయి జి.కె ఒలంపియాడ్లో పాఠశాలకు చెందినటువంటి 10 మంది విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారని హర్షం వ్యక్తం చేశారు.పతకాలు సాధించిన విద్యార్థుల వివరాలు ఎ. మయాంక్ రెడ్డి, 4వ తరగతి, ఎ. మాన్యశ్రీ పటేల్, 5వ తరగతి, కె. అక్షిత నాయక్, 6వ తరగతి, కె. భువనశ్రీ, 6వ తరగతి, యం. శివెన్ రెడ్డి, 7వ తరగతి, కె. సాయి వర్షిత్, 7వ తరగతి, యస్. కృష్ణప్రతీక్, 9వ తరగతి, జి. హేమంత్ జాదవ్, 9వ తరగతి, కె. విశ్వక్సేన్, 9వ తరగతి, కాంస్య పతకాలు మరియు ప్రశంసాపత్రాలు సాధించారని మరియు యస్.పి. కృష్ణచైతన్య, 7వ తరగతి, రజత పతకం మరియు ప్రశంసాపత్రాలు సాధించారని సంతోషం వ్యక్తం చేశారు.పాఠశాల స్థాయిలో ప్రతిభ చాటినందుకు మరియు పతకాలను కైవసం చేసుకునందకు పుష్పగుచ్ఛాలతో పాటు జ్ఞాపికలను అందేసి భవిష్యత్తులో నిర్వహించబోయే వివిధ స్థాయి పోటీలలో మరిన్ని విజయాలు నమోదు చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

# మహిళా ఉద్యోగుల సేవలు భేష్



### -అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్

చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చ్ 10 : జిల్లాను ప్రగతి పథంలో తీసుకెళ్లేందుకు జిల్లా యంత్రాంగానికి తోడ్పడుతున్న మహిళా ఉద్యోగుల సేవలు భేష్ అని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ అన్నారు.అడిషనల్ కలెక్టర్ ఛాంబర్ లో సోమవారం మహిళా దినోత్సవం నిర్వహించారు. కలెక్టరేట్ మహిళా ఉద్యోగులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ మహిళలు కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగ బాధ్యతలు విజయవంతంగా నెరవేరుస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను అమలు చేయడంలోనూ మహిళా ఉద్యోగులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అనంతరం కలెక్టరేట్ లోనే మహిళా ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



చురకలు ప్రతినిధి ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 10 : విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్ అన్నారు.సుల్తానాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్స్ మరియు పెన్నులను అందించడం జరిగింది. ఈరోజు సుల్తానాబాద్ మండలంలోని తొగర్రాయి,కనుకుల,రేగడి మద్దికుంట గ్రామాలలో ఉన్న జడ్పీ.పి.ఎస్.ఎస్ హై స్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ పరీక్ష ప్యాడ్స్ పెన్నులను అందించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య హాజరై మాట్లాడుతూ ఈ యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో చాలా కార్యక్రమాలు చేస్తున్నారని అందులో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేయడం చాలా అభినందనియమని ప్రభుత్వ పాఠశాల చదివే విద్యార్థులు అంటేనే నిరుపేద విద్యార్థులు చదువుకుంటారని వారికి ప్రోత్సాహం ఇవ్వడం చాలా గొప్ప విషయమని అన్నారు ఈ సందర్భంగా తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ మనం ఈరోజు ఈ పరీక్ష ప్యాడ్స్ తీసుకుంటున్నామంటే భవిష్యత్తులో మనం ఇచ్చే స్థాయికి ఎదిగి మనం కూడా పదిమందికి ఇలాగే సాయ సహకారాలు అందించాలని మా ఫౌండేషన్ యొక్క ముఖ్య లక్ష్యమని సేవే మార్గం సేవే లక్ష్యంగా ఈ యువ సంకల్ప ఫౌండేషన్ స్థాపించడం జరిగిందని గత 26 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేసుకుంటూ వస్తున్నారు అని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్ సభ్యులు ఎలగందుల మల్లేశం, తూడి రామస్వామి, రమేష్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కె. లింగయ్య , వై. రాధ స్వామి, ఎం.ఉమ రాణి, సిహెచ్. శ్రీగిరి తిరుపతి .శ్రీనివాస్, ఆర్. ప్రవీణ్ కుమార్ తదిరులు పాల్గొన్నారు..

## రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 10 : పెద్దపల్లి - కమాన్ పూర్ ప్రధాన రహదారి ఆది వరహాస్వామి కమాన్ వద్ద రోడ్డు ప్రమాదంలో సోమవారం రాత్రి మహిళ మృతి చెందింది. వివరాలకు వెళ్తే రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన దొంతుల వాణి ఏలియాస్ (గుండావాణి)49 అనే మహిళ రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. తన భర్త అయినా సురేష్ తో కలిసి ద్విచక్ర వాహనంపై కమాన్ పూర్ వెళ్తున్న క్రమంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో వేరే ద్విచక్ర వాహనం తమకు తాకినట్లు ఆమె భర్త సురేష్ తెలిపారు. దీంతో తమ భార్య ద్విచక్ర వాహనం పై నుండి పడిపోయిందని వాణి క్రింద పడిపోవడంతో ఆమెపై నుండి లారీ వెళ్లడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. సంఘటన స్థలానికి గోదావరిఖని టూ టౌన్ సీఐ నక్క ప్రసాదరావు, ఎస్సై రవళి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు.

# నాగపెల్లి లక్ష్మినారసింహుడి బ్రహ్మోతవాలు ప్రారంభం

### -అంగరంగ వైభావంగా స్వామి వారి కళ్యాణం





చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 10 : జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట సమీపంలో గుట్టపై స్వయభూ గా వెలసిన శ్రీ నాగపెల్లి లక్ష్మి నారసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.శుక్రవారం వరకు జరిగే బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఉదయం నుండే ఆలయంలో ప్రత్యేక పూజాలతో పాటు కిషన్ రావుపేట గ్రామం నుండి ఉత్సవ మూర్తులనుమేళ తాళాలతో,కోలాటాలతోఅంగరం గవైభవంగాఊరేగిస్తూఆలయం వద్దకుతీసుకువచ్చారు.సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణ మండపంలో శ్రీ లక్ష్మి నా రసింహుల ఉత్సవ మూర్తులను పట్టువస్త్రములు, పుష్పాలంకరణతో అందంగా తీర్చిదిద్ది ఆశీను లను గావించి స్వామి కళ్యాణం కన్నులపండుగగా ఉ.వే శ్రీ జగ న్నాదం విష్ణువర్ధనా చార్యుల బృందం వేదమంత్రోశ్చరణలతో జరిపించారు. స్వామివారి కళ్యా ణ మహోత్సవంలో అధికసంఖ్య లో భక్తులు పాల్గొన్నారు. స్వామి వారి కళ్యాణం వీక్షించిన భక్తులు కట్నకానుకలుసమర్పించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆల య అభివృద్ధి కమిటీ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు అన్నప్రసాదవితరణగా వించారు.ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ నైనాల అజయ్, ఉపాధ్య క్షులు పాదం సురేష్, కోశాధికారి తరాల్ల శివకుమార్, గౌరవ అధ్య క్షులు కుమ్మరి వెంకటేష్,పూదరి రమేష్, ధర్మకర్తలు రాంచందర్ రావు, గజేందర్ రావు,లక్ష్మీనారా యణ, ఆలయఅర్చకులు సాయి కృష్ణ గ్రామస్తులు, భక్తులు పాల్గొ న్నారు.



## నూతన గృహప్రవేశంలో

# పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 10 : నూతన గృహప్రవేశంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం తదితరులు పాల్గొన్నారు.సోమవారం రామగిరి మండలంలోని అద్వాపూర్ గ్రామానికి చెందిన పోరెడ్డి రజిత - రమణరెడ్డి దంపతుల ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని,శుభాకాంక్షలు తెలియజేశారు.రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం వారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ వనం రామచంద్రరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అట్టే తిరుపతి రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు తదితరులు పాల్గొన్నారు.